
Email : telanganaveenaofficial@gmail.com


Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 302 | హైదరాబాద్ | గురువారం | 18 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




# నేడే రూ.1 లక్ష రైతు రుణమాఫీ..

## - నా జీవితంలో మర్చిపోలేని రోజు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:**


రైతులకు ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతగా నేడే రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజాభవన్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో భేటీ నేపథ్యంలో బుధవారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారన్నారు. ఆగస్ట్ 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పామన్నారు. ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారని ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారని తెలిపారు. అయినప్పటికీ రుణమాఫీ చేస్తున్నామని స్పష్టం చేశారు.

# వీధి కుక్కలు దాడిలో బాలుడి మృతి ఘటన కలచివేసింది:సిఎం రేవంత్‌రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:** జవహర్ నగర్‌లో వీధి కుక్కలు దాడి చేసి రెండేళ్ల బాలుడిని చంపేసిన ఘటనపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్న ఒదున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పసి కందులు, చిన్నారులపై ఏటా వీధి కుక్క దాడులకు వాతావరణ పరిస్థితులా లేక సీజన్ కారణాలు అనే అంశంపై అధ్యయనానికి పశు వైద్యులు, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిపుణుల


మిగతా 2లో.



## ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

**తెలంగాణవీణ/ఢిల్లీ,జులై17:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. నిన్న సాయంత్రం ఆయన ఢిల్లీకి వెళ్లారు. రాత్రి కేంద్ర హెూమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు.ఇక ఇవాళ ఉదయం సీఎం అధికారిక నివాసం(1, జన్‌పథ్)లో పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు చంద్రబాబు తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని వెల్లడించారు. అస్తవ్యస్థ నిర్వహణ, అవినీతి కారణంగా ఏపీ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని చంద్రబాబు తెలిపారు.2019-24 ఆర్థిక సంవత్సరాల మధ్య మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పి, అస్థిరమైన అప్పులను

మిగతా 2లో.



## భారీ ఎన్‌కౌంటర్...

### - 12 మంది మావోయిస్టులు మృతి

**తెలంగాణ వీణ/గచ్చిరోలి,జులై17:**మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.చత్తీస్గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ ఎస్పీ సారథ్యంలో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగాయి. 12మంది మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. అలాగే, మూడు ఏకే 47 తుపాకీలతో పాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు నిద్రపోం: హరీశ్‌రావు



**తెలంగాణ వీణ/పటాన్‌చెరు,జులై17:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు నిద్రపోమని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పటాన్‌చెరులో నిర్వహించిన భారాస కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టులో పోరాడుతున్నామని, ఆ నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నిక వస్తుందన్నారు. 2001లో కేసీఆర్ ఉద్యమాన్ని పిడికెడు మందితో ప్రారంభించారని.. అప్పుడు కూడా కుట్రలు జరిగాయని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమ పార్టీకి చెందిన 12మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నారన్నారు. కానీ, కుట్రలు ఫలించలేదని, న్యాయం గెలిచిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ 14 ఏళ్లు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

వివరాలు 2లో

# తెలంగాణకు భారీ వర్ష సూచన..

### - ఆరెంజ్ అలెర్ట్ జారీ

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:**తెలంగాణకు భారీ వర్ష సూచన చేసింది భారత వాతావరణ శాఖ. రాబోయే రెండు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం తెలిపింది.పలు జిల్లాల్లో 11-20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. భారీ వర్షాల నేపథ్యంలో ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలో వర్షాలు పడనున్న ఈక్రమంలో ఆయా జిల్లాల అధికారులను రాష్ట్ర ప్రభుత్వం అలెర్ట్ చేసింది.





## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు..

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:**తెలంగాణ సీఎస్, సాధారణ పరిపాలన విభాగం కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సీఎం, మినిస్టర్స్‌కు చెల్లిస్తున్న వేతనాలకు సంబంధించి ట్యాక్స్‌ను ప్రభుత్వం చెల్లించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యంపై విచారణ జరిపి ప్రతివాదులుగా ఉన్న సీఎస్, జీఏడీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. ఆదాయపన్ను పరిధిలోకి వచ్చే ప్రజల మాదిరే సీఎం, మంత్రులు పన్ను చెల్లించాల్సి ఉందని.. అయితే గవర్నమెంట్ చెల్లించడం ఏంటని సుపరిపాలనా వేదిక కార్యదర్శి శ్రీనివాస రెడ్డి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సీఎస్, జీఏడీ సెక్రటరీ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.

# ప్రైవేటు 'కోటా'పై దుమారం..

## కర్ణాటక ప్రభుత్వం వెనకడుగు!



**తెలంగాణ వీణ/బెంగళూరు,జులై17:**

కర్ణాటకలోని ప్రైవేటు సంస్థల్లో గ్రూప్ సీ, డీ గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై ప్రభుత్వం వెనకడుగు వేసింది.పరిశ్రమవర్గాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో బిల్లును తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. దీనిపై రానున్న రోజుల్లో సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.కన్నడవాసుల కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కర్ణాటక డిఫెన్స్ ఫోరమ్ అధ్యక్షుడు టీఏ నారాయణ గౌడ అభినందించినట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంతకుముందు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కార్మిక మంత్రిత్వశాఖ స్పష్టత ఇచ్చింది. ప్రైవేటు సంస్థల్లో నాన్ మేనేజ్‌మెంట్ కోటాలో 70 శాతం, మేనేజ్‌మెంట్ కోటాలో 50 శాతం పోస్టులను మాత్రమే కన్నడిగులకు కేటాయించాలని తాము చెప్పినట్లు వెల్లడించింది. ఇలా ప్రైవేటు కోటా అంశం తీవ్ర చర్చనీయాంశమైన నేపథ్యంలో ఆ బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# రాష్ట్రంలో 'సనోఫీ' లైఫ్ సైన్సెస్ రూ.3658 కోట్ల పెట్టుబడులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:**రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. సనోఫి లైఫ్ సైన్సెస్ సంస్థ 3,658కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. రాయదుర్గంలో సనోఫీ హెల్త్‌కేర్ ఇండియా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'సనోఫీ' లైఫ్ సైన్సెస్ సంస్థ తన గ్లోబల్ సామర్థ్య విస్తరణపై వచ్చే ఆరేళ్లలో రూ.3,658 కోట్ల పెట్టుబడులు పెట్టనుందన్నారు. వచ్చే ఏడాది కాలంలో రూ.914 కోట్ల వ్యయంతో విస్తరణ పనులు జరుగుతాయని తెలిపారు. దీంతో




వచ్చే రెండేళ్లలో 2,600 కొత్త ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో వ్యాక్సిన్ ను ప్రవేశపెట్టిన మొదటి ఫార్మా కంపెనీగా సనోఫికి పేరుందన్నారు.సనోఫి విస్తరణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతుందని మంత్రి వెల్లడించారు. బహుళజాతి ఔషధ కంపెనీల ఏర్పాటుకు, సామర్థ్య వృద్ధికి తమ ప్రభుత్వం అనుకూల వాతావరణం కల్పించిందని మంత్రి తెలిపారు. కంపెనీకి ప్రభుత్వం తరపున సహాయసహకారాలు అందజేస్తామన్నారు.

# రైతు క్లస్టర్లలో సంబరాలు చేయాలి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై17:** రుణమాఫీ మొదలు కానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు క్లస్టర్లలో సంబురాలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు ఇచ్చారు.బుధవారం ఆయన ప్రజా భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. రైతుల కళ్లల్లో ఆనందం చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవ్వాలని కోరారు. భారతదేశ చరిత్రలోనే ఒక రాష్ట్ర ప్రభుత్వం గా రెండు లక్షల రూపాయలు రుణమాఫీని ఒకేసారి చేయడం ఇదే మొదటి సారి అన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయంలో కేబినెట్ మంత్రిగా తాను ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. తానూ ఒక రైతు బిడ్డని అని, రుణమాఫీతో రైతు జీవితంలో ఆనందం గడియలు మొదలు కానున్నాయని చెప్పారు. అవగాహన లేని ప్రతిపక్షాలు మంచి చేసినా, విమర్శిస్తూనే ఉంటాయన్నారు. లక్ష రూపాయల లోపు ఉన్న వాళ్లందరికీ గురువారం నుంచి ఒకేసారి జమ అవుతాయన్నారు.ఈ నెల చివరి వారంలో లక్షా 50 వేల రూపాయల వరకు ఉన్నోళ్లందరికీ జమ అవుతాయన్నారు. ఆగస్టు లోపు మిగతా 2 లక్షల రుణమాఫీ ఉన్నోళ్లకు మాఫీ చేస్తామన్నారు. ఒకేసారి రైతు పేరు మిద ఉన్న రుణాన్ని 3 పద్ధతుల్లో మాఫీ చేయబోతున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, రైతు చిరు నవ్వు కోసం ఇంత గొప్ప నిర్ణయం తీసుకుంటే ప్రసంసించాల్సింది పోయి విమర్శలు చేయడం ప్రతిపక్షాల కుహన బుద్ధి రాజకీయం అర్థం అవుతుందన్నారు. 2005లో దేశవ్యాప్తంగా రూ. 72,000 కోట్ల రూపాయలు మాఫీ చేస్తే, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. ఏడు లక్షల కోట్లు అప్పు ఉన్నా, ఇచ్చిన మాటను నెరవేర్చామన్నారు. హరీష్?రావు, కేటీఆర్‌లు ప్రశంసించ పోయినా పర్వలేదని, కానీ



రైతు మంచి కోసం చేసే కార్యక్రమంపై విమర్శలు చేయడం తగదని సూచించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు నిద్రపోం: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

భారాస పని అయిపోయిందన్నవాళ్లు తర్వాత కనిపించకుండా పోయారు. పార్టీకి కష్టాలు వస్తాయి. ఎమ్మెల్యే పోతే పార్టీ పోదు. పటాన్‌చెరులో మంచి కార్యకర్తలు ఉన్నారు. ఇక్కడ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే. మీరందరూ కష్టపడితేనే మహిపాల్ రెడ్డి గెలిచారు. పటాన్‌చెరుకు ఏం కావాలంటే అది ఇచ్చాం. రోడ్లు, తాగునీరు, స్టేడియం వంటివి ఎన్నో అందించాం. నిధుల వరద పారించాం. గూడెం పోయినా గుండె ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదు. పార్టీ మారితే రాళ్లతో కొట్టండి అన్న రేవంత్ ఇప్పుడు ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. జీవోలో రేషన్ కార్డు ఆధారంగా రైతు రుణమాఫీ అని చెప్పారు. మళ్లీ వ్యతిరేకత వస్తోందని మాట మార్చుతున్నారు. పాస్‌బుక్ ఉంటే సరిపోతుందని నోటి మాటతో చెబుతున్నారు. అదే నిజమైతే జీవో మార్చాలి. వడ్లకు బోనస్ అన్నారు.. తర్వాత సన్నవడ్లకే బోనస్ అంటూ 90 శాతం రైతులకు బోనస్ ఎగ్గొట్టారు. ఇప్పుడు రుణ మాఫీ విషయంలోనూ అదే చేస్తున్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటీ సరిగ్గా అమలు కాలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## కెసిఆర్ లాగా రైతులను మభ్యపెట్టడం లేదు: సిఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణవీణ/హైదరాబాద్, జులై17:** రుణమాఫీ పేరుతో కెసిఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అందుకే ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అని ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు వివరించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండని, దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని అన్నారు.

# సాగర్ కుడికాలువకు నీటివిడుదల

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు ఏపిలో తాగు నీటి అవసరాల నిమిత్తం బుధవారం నాడు నీటిని విడుదల చేశారు. సాగర్ కుడి కాలువ 5,7 నంబర్ గేట్ల ద్వారా 2000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున 9 రోజుల పాటు 4.5 టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల తాగునీటి అవసరాల కోసం ఈ నీటితో చెరువులు నింపనున్నట్లు సమాచారం. ఈ నీటిని వృధా చేయరాదని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## నేను ఆరోగ్యంగానే ఉన్నా : ఆర్.నారాయణ మూర్తి



**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:** సినీరంగంలో పీపుల్ స్టార్ గా పేరొందిన దర్శక నటుడు, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయగా ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ప్రసాద్ ల్యాబ్స్ లో ఆర్ నారాయణమూర్తి ఓ ప్రెస్ మీట్ కు హాజరయ్యారు.ఆ ప్రెస్ మీట్‌లో నారాయణమూర్తి ఏమీ మాట్లాడలేకపోయారు. తనకు చాలా నీరసంగా ఉందని కళ్లు తిరుగుతున్నాయని నారాయణమూర్తి చెప్పారు. దీంతో ఆయన పక్కనే ఉన్నవారు నారాయణమూర్తిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. నారాయణమూర్తికి 2 నెలల క్రితమే గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. గుండె నాళాల్లో బ్లాకులు ఉండటంతో బైపాస్ సర్జరీ చేశారు. అప్పటి నుంచి గతంతో పోల్చితే కాస్త మెత్తగానే ఉంటున్నారు.**నేను ఆరోగ్యంగానే ఉన్నాను:ఆర్.నారాయణ మూర్తి...** నేను ఆరోగ్యంగానే ఉన్నాను. నా ఆరోగ్యం గురించి అభిమానులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్.నారాయణ మూర్తి తెలిపారు. తాను నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నానని ఆయన తెలిపారు.ప్రముఖ నటుడు ఆర్. నారాయణ మూర్తి ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్పతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చర్చించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని నిమ్స్ డైరెక్టర్ మంత్రికి వెల్లడించారు . వైద్య పరమైన టెస్టులను చేస్తున్నట్లు మంత్రికి వివరించారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందంచే ప్రజానటుడు నారాయణ మూర్తికి మెరుగైన చికిత్సను అందించాలని మంత్రి రాజనర్సింహ నిమ్స్ డైరెక్టర్ కు ఆదేశించారు.

# ఖాతాదారులను మోసం చేసిన బ్యాంక్ మేనేజర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:**ఖాతాదారులను మోసం చేసి ఓ బ్యాంక్ మేనేజర్ లక్షల్లో కొల్లగొట్టిన ఉదంతం వెలుగు చూసింది. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఇద్దరు ఖాతాదారులను ఈ విధంగా మోసం చేసినట్లు తెలిసింది. సదరు ఖాతాదారులకు లోన్ శాంక్షన్ చేస్తానని చెప్పి వారి వద్ద నుంచి బ్లాంక్ చెక్కులు తీసుకున్నాడని, అనంతరం లోన్లు శాంక్షన్లు చేసి కస్టమర్లు ఇచ్చిన బ్లాంక్ చెక్కుల ద్వారా డ్రా చేసుకున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించి పోలీసులు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. అయితే సదరు బ్యాంక్ మేనేజర్ పరారీలో ఉన్నాడని తెలిసింది. ఈ విషయమై ఇద్దరు ఖాతాదారులలో ఒకరు నిజామాబాద్ నాల్గవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. సదరు ఖాతాదారుడు అకౌంట్ నుంచి బ్యాంక్ మేనేజర్ రూ.20 లక్షలు స్వాహా చేసినట్లు టౌన్ సిఐ నరహరి వెల్లడించారు. నిజామాబాద్ నగరానికి చెందిన కావేరీ ట్రేడర్స్ యజమాని పుల్లూరి రాకేష్ శివాజీనగర్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో వ్యాపార నిమిత్తం రుణం కోసం దర ఖాస్తు చేసు కున్నారు. ఇందుకు సంబంధించి సదరు వ్యాపారి సిసి లోనుగా దరఖాస్తు చేసుకున్నాడు. రుణం కోసం వ్యాపారి బ్యాంకుకు వెళ్లగా రూ.20 లక్షల రూపాయల ఖాతాదారుడి చెక్కులను బ్యాంకు మేనేజర్ అజయ్ నగదు రూపంలో మార్చుకుని కాజేసినట్లు గుర్తించారు. వెంటనే బాధితుడు నాల్గవ టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పరారీలో ఉన్న బ్యాంకు మేనేజర్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. బ్యాంక్ మేనేజర్ దొరికితే ఈ కేసులో ఇద్దరు బాధితులేనా? ఇంకెవరైనా బాధితులు ఉండే అవకాశం ఉందా? అనేదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

Union Bank of India

## రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన నేరెళ్ల శారద



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా మహిళా హక్కుల కార్యకర్త నేరెళ్ల శారద బుద్ధ భవన్‌లో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క నేరెళ్ళ శారదకి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. తొలి ఏకాదశి పండుగ శుభ సందర్భంగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జూలై 12న విడుదల చేసిన జీవోలో కమిషన్‌లో సభ్యురాలిగా ఉన్న శారదను ఆమెకు ముందున్న సునీతా లక్ష్మారెడ్డి రాజీనామా సమర్పించడంతో చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.సునీతా లక్ష్మారెడ్డి 2021 జనవరి 8న మహిళా కమిషన్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె పదవీకాలం సాధారణంగా జనవరి 7, 2026 వరకు ఉంది. కానీ తన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొంటూ ఆమె పదవికి రాజీనామా చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల ఆత్మ బంధువు సీతక్క' పుస్తకావిష్కరణ



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** యువ సాహిత్య రత్న, ప్రముఖ సామాజిక రచయిత కడియాల సురేష్ కుమార్ రాసిన 'ఆదివాసుల ఆత్మ బంధువు సీతక్క' అనే పుస్తకాన్ని ప్రజా భవన్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క బుధవారం ఆవిష్కరించారు. సీతక్క మాట్లాడుతూ తన జీవిత చరిత్రపై పుస్తకం రాసిన రచయిత సురేష్ కుమార్‌ను అభినందించారు. స్వశక్తితో ఎదిగిన ములుగు వాసి సురేష్ మంచి రచయితగా గుర్తింపు పొందాలని సీతక్క ఆకాంక్షించారు.

## వీధి కుక్కలు దాడిలో బాలుడి మృతి ఘటన కలచివేసింది:సిఎం రేవంత్‌రెడ్డి


(మొదటి పేజీ తరువాయి)

కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. వీధి కుక్కలకు టీకాలు వేయటం లేదా ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించాలని అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి పరిధి లోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖను సిఎం ఆదేశించారు. ఇలాంటి సంఘటనలను నివారించ డానికి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని బస్తీలు, కాలనీలు, సంబంధిత వార్డు కమిటీల సహకారం తీసుకోవాలని జిహెచ్ఎంసి, మున్సిపల్ అధికారులను సిఎం అప్రమత్తం చేశారు.

## ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

వివరిస్తూ విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలను అమిత్ షాకు వివరించానని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏపీలో ఎన్డీఏకు అనుకూలంగా తీర్పునిచ్చారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెడతాయని చంద్రబాబు ట్వీట్ చేశారు. పర్యటనలో సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కే. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని చిన్ని తదితరులు ఉన్నారు.కాగా.. జన్‌పథ్ నివాసంలో చంద్రబాబును బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కలిశారు. అనంతరం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని విజయవాడకు బయలుదేరారు. అయితే చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం కలుస్తారంటూ వార్తలు వచ్చాయి. నిర్మలతో భేటీ ఏమీ లేదని అధికారులు వెల్లడించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన కేవలం కొన్ని గంటలు మాత్రమే సాగింది.



# నేటి నుంచి తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు స్టార్ట్...

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:** తెలంగాణ డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు, నిరుద్యో గుల ఆందోళన నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై గత కొద్ది రోజులుగా గందరగోళం నెలకొంది. టెట్ నిర్వహణ, డీఎస్సీ ప్రిపరేషన్ వ్యవధి సరిపోవడం లేదంటూ అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలంటూ గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షల షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని ప్రభుత్వం ఇప్పటికే తేల్చి చెప్పింది.తెలంగాణలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్షలు గురువారం జూలై 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆన్లైన్‌లో



పరీక్షలు జరుగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 11,062 పోస్టుల భర్తీకి 2.79 లక్షల దరఖాస్తులు అందాయి. ఆన్లైన్ పరీక్షలు రేపటి నుంచి ప్రారంభమై ఆగస్టు 5వ తేదీ వరకు జరుగు తాయి. మంగళవారం సాయంత్రానికి 2,40,727 మంది హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. డీఎస్సీ పరీక్షలు రోజుకు రెండు విడతల్లో నిర్వహి స్తారు. హాల్‌టిక్కెట్లలో తప్పులు పడ్డాయంటూ పెద్ద సంఖ్యలో తెలంగాణ పాఠ శాల విద్యాశాఖ కార్యాల యానికి విద్యార్థులు వస్తుడ టంతో వాటిని సరిచేసి ఆన్‌లైన్ అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు ప్రకటించారు.

# వీధి కుక్కల దాడిలో పసిబాలుడి మరణానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి

**● జవహర్ నగర్ ప్రజాసమస్యల సాధన కమిటిలోని ప్రజాసంఘాలు ● బాధిత కుటుంబానికి 20 లక్షల ఏక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్**



**తెలంగాణ వీణ/జవహర్ నగర్, జూలై 17:**ఏడాదిన్నర విహాన్ అనే పసిబాలుడు పై మంగళవారం రోజు సాయంత్రం వీధి కుక్కలు దాడి చేశాయి. నోట కరుచుకొని సుమారు వెయ్యి గజాల వరకు



ఈడ్చుకెళ్ళి, తల పై పొర వేంట్రుకలతోసహా ఊడిపోయి, తలలోని మెదడు కొంతబాగం భయటపడి చనిపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ్ కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు, స్థానిక పాలకవర్గం, అధికారులు నైతిక బాధ్యత వహించాలని జవహర్ నగర్ ప్రజా సమస్యల సాధన కమిటీలోని అభ్యదయ రచయిత ఎస్.కె.మీరా, కార్మిక మహిళా సమాఖ్య షేక్ మస్తాన్ బీ, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామీక స్పందన) షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్ తదితరులు పాత్రికేయులకు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. సిద్దపేట జిల్లా, మిరిదొడ్డికి చెందిన భరత్, వెంకటలక్ష్మి అనే దంపతులకు ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన విహాన్ అనే ఏడాదిన్నర గల మగ సంతానం అని గుర్తుచేశారు. బతుకు తెరువులో బాగంగా మేడ్చల్, కాప్రా పరిధిలో గల జవహర్ మున్సిపల్ కార్పోరేషన్, 28 డివిజన్, ఆదర్శ్ నగర్ కాలనీలో 2024, జూలై-16, చీకటిపడుతున్న వేళ, 7 గంటల ప్రాంతంలో జరిగిందని అన్నారు. ఇంటి గేటు వద్ద వరకు ఆడుకుంటూ వచ్చిన పసిబాలుడిపై సుమారు 10-15 వీధి కుక్కలు ఒకేసారి దాడి చేసి, పొట్టన పెట్టుకున్న కుక్కలపై మూడు నెలల కిందటనే స్థానిక భస్తీ ప్రజలు మున్సిపల్ కమీషన్ ద్రుష్టికి తీసుకెళ్ళారని గుర్తుచేశారు. ఈ కాలంలో పాదచారులు, వృద్దులు, మహిళలు కుక్కల గాట్లకు



బలైయ్యారని గుర్తుచేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేడు ఒక పసికందు ప్రాణాలు పోవడానికి కారణ మయ్యారని ఆగ్రహించారు. అక్కడి చికేన్ షాపుల నుండి వెదజల్లే చెత్త వల్ల అపరిశుభ్రత, దుర్గంధం, వీధి లైట్లు లాంటి కనీస మౌళిక వసతులు కూడ లేకపోవడం వలన కూడ పసి ప్రాణం పోవడానికి మరోకారణంగా వెల్లడించారు. అంతేగాక వికలాంగుల కాలనీలో చివరగా ఉన్న ఆదర్శ్ నగర్ చాలా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం అవ్వడం వలన కొందరు యువవకులు గుంపులు గుంపులుగా చేరి మధ్యం, గంజాయి సేవించే బ్యాచుల వలన సాయంత్రం ఆరు దాటంగానే ఎవరుకూడ ఇళ్ళ నుండి భయటకు వచ్చేవారు కాదని అన్నారు. అందువల్ల కూడ ఈ పసిబాలుడి ప్రాణం పొయ్యిందని తెలియజేశారు. వెంటనే స్థానిక భస్తీ ప్రజలకు గంజాయి, మధ్యం సేవించ్చేవారి నుండి తగిన భద్రతోపాటు, మౌళిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు యుద్ద ప్రాతిపదికన చ్ఛేపట్టి, సంబందిత బాధిత కుటుంబ సభ్యుల తల్లిదంద్రులకు 20 లక్షల ఆర్థిక నష్టపరిహారం, ఒకరికి మున్సిపల్ కార్పోరేషన్ లో ఉద్యోగం, ఒక డబుల్ బెడ్ రూం గాని లేదా 120 గజాల ఒక ప్లాటును కేటాయించాలని, తక్షణం అంత్యక్రియల కింద ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని మీరా, మస్తాన్ బీ, శివబాబు, షేక్ షావలి, మల్లేష్ డిమాండ్ చేశారు.

# ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తా...

**- స్టడీ సర్కిల్ కోసం ముఖ్యమంత్రితో మాట్లాడతా..**
**- ఎరుకల జాతి సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే. - ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్..**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**ఎరుకల జాతి మూలపురుషుడు ఏకలవ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు. ఏకలవ్య ని జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు లోకిని రాజు అధ్యక్షతన బుధవారం ట్యాంక్ బండ్ పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మహేశ్వర రాజ్, ఎల్ రూప్ సింగ్



హాజరై ఏకలవ్య ని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆదివాసి ఎరుకల విద్యార్థి విద్యార్థుల భవిష్యత్ కోసం నగరంలో ఏకలవ్య స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని చెప్పారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారినా ముఖ్యమంత్రిలు అధికారులు వచ్చి పోతున్న తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల జనాభా కలిగి ఉన్న ఎరుకల కులస్తుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసి ఎరుకల జాతిని గుర్తించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోటి సంజీవ్, ప్రభాకర్, కూతాడి విజయ్ కుమార్, శ్రీరామ్, సదానందం, రవికుమార్, శ్రీరామ్, ఆనంద్, కోనేటి, నరసింహ, వనం రమేష్, నాగులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం

**తెలంగాణ వీణ/మంథని:** మంథని పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు ఆర్ఎంపీ, పిఎంపీలు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంథని డివిజన్ అధ్యక్షుడు కసివోజ్జుల విరాచారి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎంపీపీ, పీఎంపీలను గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇచ్చేందుకు జీవో జారీ చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారామెడికల్ ద్వారా కొంతమంది ఆర్ ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడం జరిగిందనని తెలిపారు. ఆ తర్వాత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న శ్రీధర్ బాబు ఆర్ఎంపీ పీఎంపీ ల సమస్యల పరిష్కారం చేస్తానని మేనిఫెస్టోలో చేర్చారని అన్నారు.



మ్యానిఫెస్టోలో చేర్చిన విదంగా సీఎం రేవంత్ రెడ్డి మమల్ని గుర్తించినందుకు మంథని డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శంకర్, డివిజన్ సెక్రటరీ పైడయ్య, ఉపాధ్యక్షుడు కోటేష్, ట్రెజరరీ కుమార్, నాగరాజు తో నాలుగు మండలాల ఆర్ఎంపీ, పీఎంపీ లు ఉన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ అన్న సర్కార్

**● కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య**



**తెలంగాణ వీణ/చిట్యాల, జులై 17:** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నేటి నుండి ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేయనున్న రేవంత్ అన్న సర్కార్ అనిజయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊభి నుంచి ఆశలు సాగు క్షేత్రం వైపు ఒక బృహత్తర . సాహసం రైతు రుణమాఫీ పథకం, అని అన్నారు,నాడు మన్మోహన్ సింగ్ సారథ్యంలో రైతన్నకైనా నేడు ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర రైతాంగానికి ఎంతో కష్టమైన ఎంత భారమైన ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది సిఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట కట్టుబడి పంద్రాగస్టులోపు రెండు లక్షల రుణమాఫీ అమలు కార్యాచరణలో తొలి అడుగు కేబినెట్ ఆమోదం కాగా మళ్లీ అడుగు విధి విధానాలను ఖరారు చేసింది , ప్రభుత్వం చేసే ప్రజా ప్రభుత్వ నిర్ణయంలో రైతు సంక్షేమానికి రేవంత్ అన్న పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

## ఘనంగా మోహారం పండుగ



**తెలంగాణ వీణ/ఖమ్మం, జూలై 17 :** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అమ్మాపాలెం గ్రామంలో ఏడాది మొహారం పండుగ గత 11 రోజులుగా అమ్మపాలెం మొహారం కమిటీ సభ్యుల ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మొహారం పండుగ సందర్భంగా కులమతాలకతీతంగా పీరీలను ఆస్వాదించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో పీరీలని ఊరేగింపు చేసి భక్తులకు పూజలను అందజేశారు. ఈ మొహారంలో లాల్ సాహెబ్ పీరికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మొహారం కమిటీ అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో మొహారం పండుగను ఆనందోత్సాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహారం కమిటీ సభ్యులు షేక్ రంజాన్, షేక్ హుస్సేన్, షేక్ జానీ, షేక్ లాల్ సైదులు, షేక్ మదర్, షేక్ బాబు సాహెబ్, ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా నేరెళ్ల శారద



**తెలంగాణ వీణ/ రామడుగు, జులై 17:** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన రామడుగు మండల ముద్దుబిడ్డ నేరేళ్ల శారద మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆమెను రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మల్లేశం కలిసి శు భాకాంక్షలుతెలియజేశారు. మల్లేశం మాట్లాడుతూ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు.

## కుల మతాల అతీతంగా భక్తిశ్రద్ధతో మొహరం వేడుకలు



**తెలంగాణ వీణ/రామడుగు, జూలై 17:** రామడుగు మండలంలోని రామడుగు గుండి రామచంద్రపురం గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకత. మానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతన కులమతాల అతీతంగా మొహరం పండుగ ఘనంగానిర్వహించారు.

## ఘనంగా మొహరం వేడుకలు





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలో మొహరం పండుగ సందర్భంగా ముస్లింలు హిందువులు కలిపి జరుపుకున్న మతసమరస్యానికి అతీతంగా ముస్లిం సోదరులు హిందూ సోదరులు కలిపి జరుపుకుంటున్న పండుగ సందర్భంగా పీర్లను ప్రతి ఇంటికి ప్రతి గడపకు తిప్పుతూ ఆశీర్వాదము ప్రతి ఇంటికి అందాలనే ఆలోచనతో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మూడు కొత్త ఎయిర్‌పోర్టులు : పురందేశ్వరి



**తెలంగాణ వీణ/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు కొత్త విమానాశ్రయాలను నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నామని బీజేపీ ఎంపీ, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ అధికారంలో ఉందని.. కుప్పం, దగదర్తి, మూలాపేటలో కొత్త విమానాశ్రయాలను ప్లాన్ చేస్తున్నామని ఆమె తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సానుకూల పరిణామా లు చోటు చేసుకున్నాయని పురందేశ్వరి అన్నారు. ఈ విమానాశ్రయాల ఏర్పాటు కనెక్టివిటీని పెంపొందించడమే కాకుండా ఆర్థిక పురోగతిని కూడా ప్రోత్సహిస్తుందని ఆమె చెప్పారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో ఒక విమానాశ్రయాన్ని, నెల్లూరు జిల్లాలోని దగదర్తి, శ్రీకాకుళం జిల్లాలోని మూలపేటలో మరో రెండు విమానాశ్రయాలను ఏర్పాటు చేసేందుకు ప్లాన్ జరుగుతోందని తెలిపారు.కాగా ఏపీలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత విజయనగరం జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం పనులు కూడా వేగం పుంజుకున్నాయి. తెలుగుదేశం పార్టీకి చెంది న కే రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో భోగాపు రం పనులు ఊపందుకు న్నాయి. చంద్రబాబు కూడా గత వారం భోగాపురంలో పర్యటిం చి జూన్ 2026 నాటికి విమానాశ్రయ నిర్మాణాన్ని పూర్తి చేయా లని జీఎంఆర్‌ని ఆదేశించారు. 2026 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు ను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని డెవలపర్ హామీ ఇచ్చారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌ను పరామర్శించిన కేటీఆర్..

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జులై17:** హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.వారి వెంట ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, తదితరులు ఉన్నారు.



# కార్పొరేట్ కల్చరే వైసిపి కొంప ముంచింది!

- పార్టీని ఐప్యాక్‌కు అప్పగించి ముంచేశారు
- వారికున్న రాజకీయ అనుభవం ఏమిటి?
- పదవుల కోసం ఆ ప్రతినిధులు బేరాలు పెట్టారు
- తమ నివేదికలు మంత్రులకూ ఇచ్చేవారు
- నామినేటెడ్ పదవుల్లో ఎమ్మెల్యేల పాత్ర లేకుండా చేశారు
- ఐప్యాక్‌ను నమ్మి నిండా మునిగిపోయాం
- వైసీపీని ఐ ప్యాకే నిలువునా ముంచేసింది
- జగన్‌పై ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయాలనుకున్నారు
- కానీ టీడీపీకి అప్పుడు బలం లేక మౌనం
- తమను పట్టించుకోని జగన్ అహంకారంపై ఆగ్రహం
- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఎమ్మెల్యేలే జగన్‌ను వెన్నుపోటు పొడిచారా?
- జగన్‌కు బుద్ధి రావాలనే వ్యూహాత్మకంగా పనిచేశారా?
- ఎమ్మెల్యేలకు విలువ లేకుండా చేశారు
- గత ఎన్నికల్లో పీకే చేసిందేమీలేదు
- అప్పటికే బాబు సర్కారుపై ప్రజావ్యతిరేకత
- పీకే హామీల సలహాలు కలిసివచ్చాయంతే
- జగన్‌పై ఏ ఒక్క నేతకూ గౌరవం లేదు
- రెడ్లు కూడా జగన్‌పై మండిపడేవారు
- ఓటమిపై జగన్‌కు ఓ మాజీ మంత్రి నివేదిక?
- సహచరులు, ఓడిన ఎమ్మెల్యేలతో అభిప్రాయసేకరణ
- కార్పొరేట్ పాలిటిక్స్‌కు ఓటమి గుణపాఠం
- కార్పొరేట్ కంపెనీలను నమ్ముకుంటే పార్టీల కథ ముగిసినట్లే




**తెలంగాణ వీణ/అమరావతి:** 151 మంది బలంతో అసెంబ్లీలో అడుగు పెట్టిన వైసీపీ ఘోర పరాజయానికి కార్పొరేట్ కల్చరే కారణమా? ఎమ్మెల్యేలు, నాయకులను పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీకి పట్టం కట్టడమే జగన్ ఓటమికి కారణమా? ఎవరినీ కలవాల్సిన పనిలేదన్న అహంకారమే.. నాడు జగన్‌పై ఎమ్మెల్యేల తిరుగుబాటు ఆలోచనకు బీజం వేసిందా? నామినేటెడ్ పదవులను కూడా కార్పొరేట్‌కు అప్పగించిన వైనమే, జగన్‌పై తిరుగుబాటు ఆలోచనకు ప్రాణం పోసిందా? అప్పట్లో టీడీపీకి సరైన బలం లేకనే వారి ఆలోచన అక్కడితో ఆగిపోయిందా? పైన బీజేపీ దన్ను ఉందన్న ముందుచూపుతోనే ఎమ్మెల్యేలు మౌనం వహించారా? గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేలు-నేతలే సహకరించారా? ఆ ఎన్నికల్లో ఓడితే జగన్ నేలమీదకు వస్తారన్నదే వారి వ్యూహమా?జగన్ నియంతృత్వానికి విసిగిపోయిన వైసీపీ అగ్రనేతలే జగన్-సీఎంఓపై మీడియాకు లీకులిచ్చారా?.. అవును. ఇదంతా మనం మనుషులం అన్నంత నిజమేనంటూ.. వైసీపీ సర్కారులో మంత్రిగా పనిచేసి, ఇప్పటికీ చురుకుగా ఉన్న ఓ మాజీ మంత్రి తన పార్టీ అధినేత జగన్‌కు ఇచ్చిన నివేదిక అంటే మీరు నమ్ముతారా?.. నమ్మితీరాలి. ఎందుకంటే.. నాటి వైసీపీ ఎమ్మెల్యేలు, అప్పటి తన సహచర మంత్రులతో ఓటమి తర్వాత అభిప్రాయసేకరణ చేసిన సదరు మాజీ మంత్రి, తన పార్టీ అధినేతకు ఇచ్చిన నివేదిక అది!పార్టీ జెండా మోసే కార్యకర్తలు, నేతలను మరగుజ్జులను చేసి, రాజకీయాల్లో కార్పొరేట్ కల్చర్ బలంగా నాటుకుపోతున్న ఈ కాలంలో.. దానివల్ల వైసీపీ అనే ఒక రాజకీయ వటవృక్షం ఎలా నేలకూలిందో స్పష్టం చేసిన సదరు మాజీ మంత్రి నివేదిక.. ఆధునిక రాజకీయపార్టీలను, అవుట్‌సోర్సింగ్ సిస్టమ్‌తో నడిపించాలనుకుని%ß% కార్పొరేట్ దిశకు తీసుకువెళుతున్న పార్టీలకు ఓ హెచ్చరిక. మరో కనువిప్పు.ఇప్పుడు రాజకీయాలంతా కార్పొరేట్ మయం. జెండా పట్టుకునే కార్యకర్తతో పనిలేదు. స్టేజీ నుంచి జనాలను తీసుకురావడం వరకూ.. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ.. ఓటరు స్లిప్పులు-పాంప్లేట్ల పంపిణీ-సోషల్‌మీడియా ప్రచారం వరకూ.. గెలిచిన తర్వాత ఎవరికి పదవులు ఇవ్వాలని నిర్ణయించే స్థాయి నుంచి, ఏ మీడియాకు ఎన్ని ప్రకటనలివ్వాలని నిర్దేశించే వరకూ.. ఏ నాయకుడు ఎక్కడ ఏం మాట్లాడాలో ప్రసంగపాఠం రూపొందించడం నుంచి.. ఏ అభ్యర్థి దగ్గర ఎంత తీసుకోవాలని నిర్ణయించేవరకూ.. రాజకీయ పార్టీలకు దిశానిర్దేశం చేస్తున్నది కార్పొరేట్ సలహా సంస్థలే.నిజానికి వీటికి ఎలాంటి పూర్వ రాజకీయ అనుభవం ఉండదు. పక్క రాష్ట్రంలో వీరి ఫార్ములా పనిచేసింది కాబట్టి ఈ రాష్ట్ర రాజకీయాలను కార్పొరేటీకరణ చేయాలన్న మతిలేని తపన. వీటిలో పనిచేసేది నిరుద్యోగ ఎంబీఏ యువకులు. భారత రాజకీయాలను అమెరికా మాదిరి చేయాలన్నది ఈ సంస్థల తపన. కానీ మన దేశంలో కార్యకర్తలు ఆత్మగౌరవం కోరుకుంటారన్న విషయం ఈ కంపెనీలకు తెలియదు. కార్యకర్తలు , మానవ-ఆత్మీయ సంబంధాలు మాత్రమే కోరుకుంటారన్న సంగతి వారికి తెలియదు. ఆ అసంతృప్తి ఆగ్రహంగా మారి, పాలకుల పతనాన్ని శాసిస్తుందన్న విషయం వారికి అస్సలు తెలియదు. మన ముందున్న ఐదేళ్ల టీడీపీ కూడా అలాగే చేసి, దె బ్బతినపట్టే వైసీపీ అధికారంలోకి వచ్చింది.ప్రశాంత్‌కిశోర్ అనే బిహార్ రాజకీయ సర్వే బేహారీని నమ్మి.. ఆ తర్వాత ఆయన సృష్టించి వదిలేసిన ఐ ప్యాక్ అనే కార్పొరేట్ సంస్థ చేసిన సిఫార్సులు జగన్‌రెడ్డి గుడ్డిగా ఫాలో అయి బొక్కబోర్లా పడ్డారట. ఇది ఎవరో చెప్పిన మాట కాదు. జగన్ సర్కారులో కొన్నేళ్లు మంత్రిగా పనిచేసి, పవన్-బాబును చెడామడా తిట్టిన ఓ మాజీ మంత్రి.. తన బాసు జగన్‌కు, 17 రోజుల పాటు స్వయంగా తన పార్టీ ఎమ్మెల్యేలతో జరిపిన అభిప్రాయసేకరణ అనంతరం ఇచ్చిన నివేదిక ఇది.151 సీట్లతో గద్దెనెక్కిన వైసీపీ ఓటమికి.. కేవలం కార్పొరేట్ రాజకీయమే కారణమని, ఓ మాజీ మంత్రి తన పార్టీ అధినేత జగన్‌కు నివేదిక సమర్పించినట్లు సమాచారం. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను ఏమాత్రం గౌరవించకుండా.. ఏపీ గురించి ఏమాత్రం తెలియని, కనీసం తెలుగుకూడా రాని ఐ ప్యాక్ ఇచ్చిన సలహాలు, సూచనలే వైసీపీని కొంప ముంచాయని ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. రాజకీయ నాయకులు గౌరవం కోరుకుంటారని, కానీ గత ఐదేళ్ల జగన్ పాలనలో అది లోపించిందని, అందుకే వారిలో నిర్లిప్తత-నైరాశ్యం ఆవహించిందని ఆ మాజీ మంత్రి తన నివేదికలో కుండబద్దలు కొట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్ర నైసర్గిత స్వరూపం-భాష-ఆయా ప్రాంత ప్రజల ఆలోచనలు ఏమాత్రం తెలియని ఒక ఉత్తరాది సంస్థకు, పార్టీ పెత్తనం అప్పగించడం వల్లే మీతోపాటు, మేమూ మునిగిపో యాయమని ఆ నివేదికలో స్పష్టం చేశారట.అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఆ మాజీ మంత్రి జగన్‌కు ఇచ్చిన నివేదికలో ఏం చెప్పారంటే పార్టీకి పెట్టనికోట అనుకునే రెడ్లు, జగన్ వైఖరిపై పూర్తి వ్యతిరేకత వ్యక్తం చేశారు. జగన్ చుట్టూ ఉన్న నలుగురైదుగురు రెడ్లు మినహా, మొత్తంగా కులానికి జరిగిన ప్రయో జనం ఏమీ లేదు. గ్రామాల్లో పెత్తనం చేసే రెడ్లను, వాలంటీర్ల వ్యవస్థతో అనామ కులను చేశారు. రెడ్డినేతలు చేసిన పనులకు బిల్లులకు డబ్బులివ్వలేదు. ఫలితంగా జగన్ వల్ల తాము పరువు పోగొట్టుకున్నామన్న అసంతృప్తి ఏర్పడింది. రెడ్ల పార్టీగా ముద్ర పడటమే తప్ప, రెడ్లకు లాభం లేదన్న భావన బలంగా పాతుకుపోయింది.ఇక ఐప్యాక్‌కు పెత్తనం పార్టీ కొంప పూర్తిగా ముంచింది. ఐప్యాక్‌లో పనిచేసే పైస్థాయి వారికి తెలుగురాదు. ఇక్కడి రాజకీయాలు తెలియవు. వారి అవసరాలు తెలియవు. వారంతా గ్రామాల్లో సాక్షి-ఎన్టీవీ-టీవీ9 గ్రామీణ విలేకరులపై ఆధారపడి నివేదలిచ్చారు. జిల్లాల్లో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ల నివేదికలు పట్టించుకోలేదు. ఎవరికి ఏ పదవులివ్వాలి? ఏ గ్రామాల్లో రోడ్లు వేస్తే ఓట్లు వస్తాయి? అన్న నివేదికలే తప్ప, కింది స్థాయి కార్యకర్త మనోగతం తెలుసుకునే ప్రయత్నం చేయలేదు.చివరకు ఐప్యాక్ ప్రతినిధులను సంతృప్తిపరిస్తే చాలన్న భావన ఏర్పడింది. ముఖ్యంగా జగన్‌తో నిత్యం వెంట ఉంటూ. ఆయన జిల్లా పర్యటనలు పర్యవేక్షించే కృష్ణాజిల్లాకు చెందిన ఓ నాయకుడు.. ఎన్నికల్లో మనకు 40-50 వరకూ వస్తాయన్న ఏడాది క్రితం చేసిన హెచ్చరికను జగన్ పెడచెవిన పెట్టారు.ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్లు ఇస్తే.. వారు కోరే కోర్కెలు తీర్చడం కష్టం కాబట్టి, వారిని కలవద్దన్న ఐప్యాక్ సలహాలు పాటించి జగన్ దెబ్బతిన్నారు. ఐప్యాక్ సిఫార్సుల మేరకునామినేటెడ్ పదవులివ్వడం కూడా పార్టీ పుట్టిముంచింది. ఇది ఎమ్మెల్యేల ఆత్మాభిమానం దెబ్బతీసింది. ఒక దశలో జగన్‌పై తిరుగుబాటు చేసే పరిస్థితి. అయితే రాష్ట్రంలో టీడీపీ బలంగా లేకపోవడం, కేంద్రంలోని బీజేపీ జగన్‌కు దన్నుగా నిలవడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు.ఇక జగన్ కళ్లు నెత్తికెక్కినందువల్ల, అది దిగాలంటే ఏదైనా సరైన సందర్భం కావాలని వైసీపీ ఎమ్మెల్యేలు కోరుకున్నారు. అందుకు తగినట్లు వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను, వైసీపీ ఎమ్మెల్యేలు జగన్‌పై ఆయుధంగా మలచుకున్నారు. తమ నియోజకవర్గాల్లో సొంత పార్టీకి వెన్నుపోటు పొడిచారు. ఆ ఎన్నికల్లో పార్టీ ఓడిపోతే జగన్ కళ్లు కిందకు దిగి, తమను గౌరవిస్తారన్నది వారి అసలు వ్యూహం.దాన్ని కూడా జగన్ గుర్తించలేకపోయారు. ఇది ఏ పార్టీలో అయినా జరిగే సహజమైన ప్రక్రియ. తమ గౌరవానికి భంగం వాటిల్లినప్పుడు, ఎవరో ఒకరు గజ్జె కట్టి తిరుగుబాటు జెండా ఎగరవేస్తారు. జగన్ విషయంలో ఆ అసంతృప్తి తిరుగుబాటు ఆలోచనకే పరిమితమయింది. కారణం జగన్‌కు బీజేపీ సహకారం ఉండటమే.ఇక గత ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ చేసిందేమీ లేదు. అప్పటికే నాటి సీఎం చంద్రబాబుపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత పెరిగింది. గ్రామస్థాయిలో జన్మభూమి కమిటీలపై పీకలవరకూ అసంతృప్తి. క మ్మవర్గంలోనూ తమకేమీ జరగలేదన్న అసంతృప్తి. మరో వైపు అన్నీ కమ్మవారికే ఇస్తున్నారంటూ, పీకే చేసిన ప్రచారం అన్ని కులాలపై పడింది. ఇలా కొన్ని సలహాలు తప్ప, పీకే చేసిందేమీ లేదు. అప్పటికే బాబుపై జనంలో అసంతృప్తి బలంగా నాటుకుపోయింది. నియోజకవర్గాల్లో ఐప్యాక్ ప్రతినిధులు పూర్తిగా సాక్షి విలేకరులపై ఆధారపడి నివేదికలిచ్చారు. టికెట్లు ఆశించే వారి నుంచి అనేక ప్రతిఫలం పొందారు.ప్రధానంగా అసలు పార్టీ కార్యకర్తలు-నేతల ప్రమేయం లేకుండా, పార్టీని కార్పొరేటీకరణ చేసిన నిర్ణయమే వైసీపీ కొంపముంచింది. ప్రజాప్రతినిధులను కలిస్తే వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం అసాధ్యం కాబట్టి, అసలు వారిని కలవద్దన్న ఐప్యాక్ సలహాపాటించి, జగన్ తాను మునిగి నాయకులనూ ముంచేశారు. అదే తిరుగుబాటు ఆలోచనకు ప్రాణం పోసింది. పార్టీ ఓడినా 40 శాతం ఓట్లు రావడానికి లబ్ధిదారులు-మాలలు-క్రైస్తవులు- గ్రామీణ రెడ్డి యువకులే కారణం.

## శాంతి భద్రతల అంశంపై శ్వేతపత్రం విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు



**తెలంగాణ వీణ/అమరావతి:** శాంతిభద్రతల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. గురువారం మధ్యాహ్నం 3గంటలకు రాష్ట్ర సచివాలయంలో శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.గడచిన ఐదేళ్లలో శాంతిభద్రతల పరంగా రాష్ట్రంలో వ్యవహరించిన తీరు, అక్రమ కేసులు, నిర్బంధకాండ, ప్రతిపక్షాల అణచివేత, పౌరులపై నమోదైన కేసులు తదితర అంశాలపై శ్వేతపత్రం ద్వారా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునేలా గత పాలకులు వ్యవహరించిన తీరు, సాధారణ పౌరుల పైనా కేసులు నమోదు చేసిన వ్యవహారం, ఎస్సీలపై దాడులు, హత్య కేసులు తదితర అంశాలనూ ప్రస్తావించే అవకాశముంది. అమరావతి రైతుల ఉద్యమాన్ని అణచివేసేలా అప్పట్లో వైకాపా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, డాక్టర్ సుధాకర్, దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యం, కోడి కత్తి కేసు వ్యవహారంలో గత ప్రభుత్వం వైఖరి, వివేకా హత్యకేసులో కేంద్ర దర్యాప్తు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవటం వంటి అంశాలను శ్వేతపత్రంలో ప్రస్తావించనున్నట్టు తెలుస్తోంది. గడచిన ఐదేళ్లుగా హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్లు పెద్ద ఎత్తున నమోదైన అంశాలను కూడా ప్రజల ముందుకు తీసుకురానున్నట్టు సమాచారం.

# పాఠశాలకు రహదారి కొరకై నిరసన, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన చర్యలు శూన్యం

**- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్**



**తెలంగాణ వీణ/ఓయూ:** దూద్ బాయ్ ప్రభుత్వ పాఠశాలకు సరైన రహదారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మైలార్ గడ్డ చౌరస్తాలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి మాట్లాడుతూదూద్ బాయ్ ప్రభుత్వ పాఠశాలకు సరియైన రోడ్డు, అదేవిధంగా ప్రధాన దారి లేకపోవడంతో స్కూలుకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.కావున పాఠశాలకు సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి సుమారు 15 రోజులుగా వస్తున్న నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రభుత్వ స్కూల్ లపై ప్రభుత్వ నిర్లక్ష్యాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి దూద్ బాయ్ పాఠశాలకు సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోపక్క సరైన మౌలిక వసతులు లేక తల్లిదండ్రులు ప్రవేట్ స్కూల్ వైపు మొగ్గు చూపుతున్నారు.దీంతో ఫీజుల భారంతో పేద వర్గాల విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేస్తున్నారు. బస్తీ ప్రజలంతా స్కూలుకు సరైన రోడ్డు మార్గం, ప్రధాన ద్వారం మౌలిక వసతులు కల్పిస్తే బస్తీ పిల్లలంతా చదువుకునేందుకు వీలుంటుందని కావున ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. లక్ష్మీనారాయణ గారుసిఆర్పిఎఫ్ మండల కన్వీనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు కేంద్రాలుగా మారాయని దీంతో పేద వర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కావున ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిఆర్పిఎఫ్ నాయకులు కొమురెల్లి బాబు,సోమయ్య, సువర్ణ, వరలక్ష్మి, ప్రవీణ్ రాములు,రవి,చందర్,గౌరీ నాగరాజ్, శ్రీహరి, సయ్యద్ గౌస్,హుస్సేన్ ,వెంకట్,అంజి, కొమురయ్య, యాకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి



**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమం మరియు రవాణా శాఖ మాత్యలు పొన్నం ప్రభాకర్ గారిని కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. అప్పటి నుండి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజా పాలన గురించి ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి కి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య మరియు వైద్యం రెండూ కూడా ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలని చెప్పారు. అంతేకాకుండా నిరుద్యోగులకు ప్రభుత్వం ఎపుడూ అండగా ఉంటుందని అందువలన ఎవరూ అధైర్య పడవద్దని తెలిపారు. నిరుద్యోగులు పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించాలని జీవితంలో స్థిరపడాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పులిగంటి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులు,శివశంకర్, పులిగంటి సురేష్, రవీందర్, రాజేందర్, కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, సంతోష్, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలి

**- ఎంపీ ఈటెల రాజేందర్‌కు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల వినతి**



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** మౌలాలి డివిజన్ హనుమాన్ నగర్ స్మశాన వాటిక కు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేయాలని బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎంపీ ని కలిసి వినతి పత్రం అందజేశారు. హనుమాన్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, ఈ స్మశాన వాటికకు 80 కాలనీల ప్రజలు వచ్చి దహన సంస్కారం జరుగుతుందని, ఈ స్మశాన వాటికలో సరైన వసతులు లేక ప్రజలు దహన సంస్కారం చేయాలంటే ఇబ్బందులు గురవుతున్నారు అని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, ఈ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి లోపలికి వెళ్ల లేని పరిస్థితి ఉందని వెంటనే స్మశాన వాటిక ను అభివృద్ధి చేయాలని ఎంపీ కి వినతిపత్రం అందజేశామని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, బిజెపి సీనియర్ నేత మోహన్ యాదవ్ తెలిపారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించి స్మశాన వాటిక అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చా రని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ రాజు,కమిటీ సభ్యులు వేణు, శేఖర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.ద

# శ్రీశ్రీశ్రీ మలయాళ స్వాములు వారి 62వ ఆరాధన మహోత్సవము

**- హాజరైన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి**



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** తొలి ఏకాదశి పండగను పురస్కరించుకుని మల్కాజ్గిరి లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవయలం లో మహర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ మలయాళ స్వాములవారి 62వ ఆరాధన మహోత్సవంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ భక్తులకి తొలి ఏకాదశి శుభకాంక్షలు బోనాల పండుగ శుభకాంక్షలు తెలియచేశారు...ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్ల కోశాధికారి ప్రభు గుప్త గ, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సాయి సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మానవసేవే మాధవసేవ సభ్యులు..

**- క్యూ న్యూస్ ద్వారా బాలుడి వైద్యానికి పదిహేను వేల రూపాయలు బాలుడి తండ్రికి అందజేత...**



**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సైదోని గడ్డ తాండ కి చెందిన మోహన్ నాయక్ తన 13 సంవత్సరాల కుమారుడి వైద్యం కోసం తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ద్వారా సోమవారం ప్రత్యేక ప్రసారంలో సహాయాన్ని కోరడం జరిగింది. సదరు విషయాన్ని మల్కాజిగిరి కి చెందిన మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, గ్రూప్ సభ్యులకు తెలియజేయడంతో, గ్రూప్ సభ్యుల సహకారంతో బుధవారం బోడుప్పల్ లో క్యూ న్యూస్ కార్యాలయానికి వెళ్లి క్యూ న్యూస్ ప్రతినిధులు శ్యామ్, సుదర్శన్ గౌడ్ సమక్షంలో బాలుడి తండ్రి మోహన్ నాయక్ 10వేల రూపాయల చెక్కుతో పాటు 5 వేల రూపాయల నగదును తన కుమారుడు వైద్యం కోసం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ, క్యూ న్యూస్ ప్రత్యేక ప్రసారంలో మోహన్ నాయక్ తన కుమారుడు వైద్యం కోసం పడుతున్న వేదన చూసి ఉడతా భక్తిగా తమ ట్రస్టు ద్వారా సహాయాన్ని అందించి, మరో నలుగురిని సహాయాన్ని చేసేదానికి ప్రేరేపించాలని స్వయంగా క్యూ న్యూస్ కార్యాలయానికి వెళ్లి తమ వంతుగా సహాయాన్ని అందివ్వడానికి నిర్ణయించుకున్నామని అన్నారు. బాలుడు వైద్యం కోసం సహాయం అందించిన మానవసేవే మాధవసేవ ప్రతినిధులకు బాలుడు తండ్రి మోహన్ నాయక్ తో పాటు క్యు న్యూస్ ప్రతినిధులు శ్యామ్, సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, ఉదారి సత్యనారాయణ యాదవ్, జంగాల శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి నెంబర్ల సూచికల బోర్డును ప్రారంభించిన బిఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్

**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** సమిష్టి కృషితోనే కాలనీ సమస్యలు పరిష్కరించవచ్చని బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ అన్నారు. వాణి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీధి నంబర్ల సూచికల బోర్డును కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాణి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్దయ్య ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావులు మాట్లాడుతూ మొత్తం కాలనీలో 4 వీధులు ఉన్నాయని మొత్తం వీధులకు 40 సూచికల బోర్డులను తయారు చేసి ఏర్పాటు చేశామని తెలిపారు.



# బీసీ కుల గణన ప్రక్రియను కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: జాజుల లింగంగౌడ్



**తెలంగాణ వీణ, ఉప్పల్:** కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీలకు హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విమర్శించారు.ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని దానికి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే బీసీల కులగణన ప్రారంభిస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న దానికి సంబంధించి నటువంటి విధివిధానాల అమలు చేయకుండా తాత్సారం చేస్తూ బీసీలను మోసం చేసే పని చేస్తుందని అన్నారు. వెంటనే కులగణనకి సంబంధించిన కమిటీ వేసి దాని విధివిధానాల రూపొందించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద



**తెలంగాణ వీణ/తార్నాక:** తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి నేరెళ్ల శారద ని బుద్ధ భవన్ లోని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జీహెచ్ఎంసి డిప్యూటీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా పాలనలో, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి, రక్షణకై కృషి చేయాలని ఆకాంక్షించారు.


# మొహరం వేడుకలకు హాజరైన కార్పొరేటర్ శ్రావణ్



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** ఓల్డ్ మల్కాజ్గిరి దర్గా వద్ద ఏర్పాటు చేసిన మొహరం వేడుకలకు హాజరు అయిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ నాయకులు ఆనంద్, రవి, వెంకటేష్, స్థానికులు అశోక్, రమేష్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యం

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** తన స్నేహితుని ఇంటికి వెళు న్నానని చెప్పి, ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృష్టమైన సంఘటన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. నేరేడ్మెట్ వాయుపురి సుమంగళి సమీపంలో నివసించే కంకనల పుష్ప తేజ 19, సంవత్సరాలు భవాన్స్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు, కాగా ఈనెల 16వ తారీఖున రాత్రి 9 గంటలకు తన స్నేహితుడి ఇంటికి వెళ్తున్నాని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఆ యువకుడు తల్లిదండ్రులు బంధువుల స్నేహితుల ఇళ్లల్లో వెతికిన కనిపించకపోవడంతో బుధవారం విశ్వతేజ తల్లి కృష్ణవేణి నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సమాజంలో మనుషుల నుంచే కాదు మూగజీవుల నుంచి కూడా ప్రమాదమే

**- వీధి కుక్కల దాడిలో చిన్నారి మరో మృతి**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** ఈ సందర్భంగా బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సాడిమెల దేవిడ్ మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఏడాదిన్నర బాలుడిని కుక్కలు పీక్కుతిన్న ఘటనతో రాష్ట్రం ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. దానికంటే ముందు జరిగిన మరో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిన్న సాయంత్రం జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలం, మంగెలలో ఇంటి ముందు ఆడుకుంటోన్న ఏడేళ్ల బాలుడిపై వీధికుక్క దాడి చేసింది. వెంటనే ఓ మహిళ రావడంతో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు.నిన్నటి రోజు



సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర ఒక ఉద్యోగస్తుడు వెళుండగా ద్విచక్ర వాహనం మధ్యలోకి కుక్క చొరబడి వాహనదారుడు తీవ్ర గాయాలకు గురి అయ్యాడు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలు బడికి వెళ్ళుతూ వస్తున్న సమయాల్లో ఇంటికి వచ్చిన తర్వాత బయట ఆడుకునే సమయంలో వీధి కుక్కల దడికి గురి అవుతున్నరు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పంట పొలాలలో కి కోతులు వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయి ఈ ఘటనలపై నా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఆఫీసర్లు రాష్ట్రంలో జరుగుతున్న వీధి కుక్కల నుండి ప్రజలకు భద్రత కల్పించాలని బి డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో కోరుతున్నాము.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శ

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు సడల కరుణాకర్**




**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:** సిద్దిపేట్ జిల్లా జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన దాచారం రామయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు సడల కరుణాకర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఆ కుటుంబానికి ? 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సడల కరుణాకర్ మాట్లాడుతూ బాధిత కుటుంబనికి అండగా ఉంటానని అన్నారు. మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య. యాదగిరి, దాచారం బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక, మర్కుక్‌లో రుణమాఫీ సంబరాలు

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** మొదటి దఫాలో భాగంగా రేపటి నుండి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభంతేది 18.07.2024 న మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. రైతు వేదిక, మర్కుక్ ద్వారా రైతులు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుంది. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు మీడియా సోదరులు ఈ సంబరాల్లో పాల్గొంటారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని మా మనవి.

## రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర నాయకులతో కలసి ఈరోజు ప్రజాభవన్ లో పాల అభిషేకం చేశారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క సమక్షంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా రైతుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యాదగిరిగుట్టలో దొంగల బెడద మొదలైంది.. జాగ్రత్త

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలో దొంగల బెడద మొదలైంది ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు తమ పని తాము చేసుకుంటూ ఉన్నారని ప్రజలు తాళాలు వేసి దూరప్రాంతాలకు వెళ్ళినప్పుడు నాలుగు ఐదు రోజులు కనపడకుండా ఉండడం వల్ల వాళ్లు వారి ఇళ్ళ మీద దొంగతనానికి పాల్పడుతునారు అందుకని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దూరప్రాంతాలకు వెళ్ళినప్పుడు పక్కవారి నో లేదా తమ కుటుంబ సభ్యులను ఎవరైనా ఒకరిని ఇంట్లో ఉండేటట్టుగా పోలీస్ వారు తెలిపారు.



## ఘనంగా పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**- హరినామ కీర్తనలతో మారుమోగిన పాండురంగ ఆశ్రమం**





**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు హైదరాబాదు నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. హరే రామ హరే రామ,రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే అంటూ హరి నామ సంకీర్తనలతో ఆశ్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. 18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ యజమానులు పూజారులు తెలిపారు.

## క్రైస్తవులను అన్ని విధాల ఆదుకుంటాము...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** క్రిష్టియన్ డెమోక్రటిక్ మూవ్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం క్రైస్తవ సదస్సు లాల్ బజర్ లోని గారి సన్ చర్చి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మైనారిటి చైర్మన్ దీపక్ జాన్‌హాజరయ్యారు. ఆయన కు క్రైస్తవ ప్రతినిధులు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో పూలమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలిగి ఉందని,కన్వర్టెడ్ క్రిష్టియన్ క్యాస్ట్ సర్టిఫికెట్ అందెలా చొరవ తీసుకున్నానని అన్నారు. చర్చిల నిర్మాణంలో పర్మీషన్ పొంది విధంగా చోరవ తీసుకుంటానని హామీ ఇవ్వడమే కాక, ఎడ్యుకేషన్,ఉపాధి పరంగా మైనారిటి కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్స్‌మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి.సి.కిష్టోఫర్ సుధాకర్,జాయింట్ కన్వీనర్ సికింద్రాబాద్ యం.రత్నం,ఉమెన్ కో.ఆర్డినేటర్ వి.హంస వేణి,కన్వీనర్ సి.ఎస్.ప్రసాద్ రావు,యస్.చార్లెస్ ఏబెల్,జాయింట్ కన్వీనర్ యస్.యకొబ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ సిబ్బందిని అభినందించిన రాచకొండ సిపి సుధీర్ బాబు



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** విధి నిర్వహణలో సమయ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలని రాచకొండ సిపి సుధీర్ బాబు సూచించారు. వ్యక్తి ప్రాణాలు కాపాడిన వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బందిని రాచకొండ కమిషనరేట్ బుధవారం నెరడ్మెట్ కార్యాలయంలో సిపి వారిని రివార్డు లతో అభినందించారు ఈ 15 వ తేదీన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లేల గుడా RCI రోడ్డు వద్ద కడ్తాల్ వెళ్తున్న వెంకటేష్ అనే వ్యక్తి తన మహేంద్ర KUV కారులో ఏసీ నుండి అకస్మాత్తుగా మంటలు రావడంతో, అది గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బంది నర్సింగ్ రావు, కృష్ణ , సాయిరామ్ లు కారు నడుపుతున్న వ్యక్తిని అప్రమత్తం చేసి, కారు ఆపి అతని ప్రాణాలు కాపాడారు. వెంటనే మంటలు ఎక్కువగా రావడంతో అటుగా వాహనాలు వెళ్లకుండా ఆపడంతో ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు. వెంటనే ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి, ఆలస్యం చేయకుండా, అటుగా వెళుతున్న ఒక వాటర్ ట్యాంకర్ తో మంటలు అదుపులోకి తీసుకుని రావడానికి కృషి చేశారు. తక్షణమే స్పందించి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వ్యవహరించిన ట్రాఫిక్ సిబ్బంది సమయస్ఫూర్తి ని అభినందించిన కమిషనర్ ముందు ముందు కూడా విధి నిర్వహణలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. LB Nagar ట్రాఫిక్ డిసిపి . శ్రీనివాస్ , వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.





## సమస్యల పరిష్కారమే బస్తీ పర్యటన: ఎమ్మెల్యే శ్రీ గణేష్...

**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి ఉత్తరయ్య హాట్స్,కొమురయ్య హాట్స్,అంబేద్కర్ హాట్స్, బస్తీలలో బస్తి పర్యటనలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. బస్తీ వాసులను సమస్యలు అడగడంతో బస్తీ వాసులు డ్రైనేజ్,రోడ్లు,మంచినీరు సదుపాయం,దోమల బెడద, నల్లాలు సమస్యలు ఎమ్మెల్యే కు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. బస్తీలో మంచినీరు ట్యాంక్ పగిలిపోవడంతో ఎమ్మెల్యే గారు పరిశీలించి వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి కొత్త ట్యాంకు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఉత్తరయ్య హాట్స్ బస్తీ వాసి ప్రమాదవశాత్తు కాళ్లు పడిపోవడంతో మంచానికి పరిమితమవ్వడం తో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించి,వైద్యం కోసం గాంధీ సూపరెండెట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ , ఉత్తరయ్య, మల్లేష్, శ్రీనివాస్,రాజేష్ ,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## నేను భారత్‌లోనూ వంట చేస్తాను.. దుస్తులు ఉతుక్కుంటాను..: ఉనద్కత్



ఇంటర్నెట్ డెస్క్: టీమ్ ఇండియా బౌలర్ జయదేవ్ ఉనద్కత్ సోషల్ మీడియాలో తనపై వస్తున్న ట్రోలింగ్‌పై సమాధానం ఇచ్చాడు. యూకేలో కౌంటి క్రికెట్ ఆడుతున్నప్పుడు వంట చేసుకునే వాడినని, దుస్తులు ఉతుక్కునేవాడినని ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.దీనిపై ఓ ఎక్స్(ట్విటర్) యూజర్ స్పందిస్తూ.. యూకేలో కారు, ఇల్లు లాంటి విలాసవంతమైన సౌకర్యాలు పొందుతూ.. వాటిని తక్కువ చేస్తూ ఇలా మాట్లాడటం ఏంటని ప్రశ్నించాడు. దీనిపై ఉనద్కత్ వివరణ ఇచ్చాడు. ఇంటర్వ్యూలో తాను చెప్పిన దాంట్లో కొంత భాగాన్నే తీసుకుని అతడు ఇలా విమర్శలు చేశాడని అభ్యంతరం వ్యక్తం చేశాడు.ఆటగాళ్లు తమ పనులను తామే స్వయంగా చేసుకోవాలని చెప్పానని.. ఆ విషయాలను ఆ నెటిజన్ విస్మరించాడని ఉనద్కత్ పేర్కొన్నాడు. ఒకసారి తాను చెప్పిన విషయాలను పూర్తిగా వినాలని కోరాడు. తాను భారత్‌లో ఉన్నప్పుడూ వంట చేసుకుంటానని.. దుస్తులు ఉతుక్కుంటానని వివరించాడు. తాను ఎక్కడ ఆడినా ఆటకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నాడు.ఉనద్కత్ వచ్చే నెల కౌంటీ క్రికెట్‌లో సస్సెక్స్ జట్టుకు ఆడనున్నాడు. గత ఏడాది ఆ జట్టు తరఫున కొన్ని మ్యాచ్‌లు ఆడాడు.

## వాళ్లనే జట్టులో ఎంపిక చేస్తా: గంభీర్



టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన భారత్ మరో పర్యటనకు సిద్ధమైంది. పది రోజుల్లో శ్రీలంక పర్యటన ప్రారంభం కానుంది. లంకతో టీమిండియా మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది.మెగాటోర్నీలో గెలిచిన అనంతరం భారత్‌కు ఇది రెండో పర్యటన అయినప్పటికీ.. సీనియర్లు బరిలోకి దిగుతున్న మొదటి సిరీస్ ఇదే. జింబాబ్వే పర్యటనకు శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు వెళ్లిన విషయం తెలిసిందే.అయితే శ్రీలంక సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ లక్ష్యంగా రోడ్ మ్యాప్‌ను లంక సిరీస్‌తోనే ప్రారంభించనుంది. అంతేగాక నయా కోచ్ గౌతమ్ గంభీర్ ఈ పర్యటనతోనే కోచ్ బాధ్యతలు చేపట్టనుండటంబీ స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా పొట్టిఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో.. లంక పర్యటనకు భారత జట్టు ఎంపికపై అందరిలో ఆసక్తి పెరిగింది.ఈ నేపథ్యంలో స్టార్ స్పోర్ట్స్ గౌతమ్ గంభీర్ ఓ వీడియోను విడుదల చేసింది. అందులో జట్టు ఎలా ఉండాలో గంభీర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఎలాంటి ఆటగాళ్లను తాను కోరుకుంటాడో వివరించాడు. భయం లేని క్రికెటర్లను ఎంపిక చేయడానికి ప్రయత్నిస్తానని చెప్పాడు. జట్టుకు అవసరమయ్యే స్థానాల్లో సహజసిద్ధంగా ఆడేవాళ్లను సెలక్ట్ చేస్తానని గంభీర్ పేర్కొన్నాడు. హిట్టర్లతోనే జట్టు కూర్పును చేయలేమని ఇన్నింగ్స్ ఇరుసులా మారుతూ యాంకరింగ్ బ్యాటింగ్ చేసే వాళ్లు కావాలని తెలిపాడు."భయం లేని ఆటగాళ్లను ఎంచుకోవాలి. అలాగే 50 ఓవర్ల ఫార్మాట్‌కు సరిపోయే ప్లేయర్లను తీసుకోవాలి. యాంకర్ ఇన్నింగ్స్ ఆడే వాళ్లతో పాటు హిట్టర్లతో అన్ని రకాల ఆటగాళ్లు జట్టులో ఉండాలి. రూల్స్ జట్టుకూర్పులో ప్రధాన పాత్ర పోషిస్తాయి. గంతో ఒకే కొత్త బంతితో ఆడే వాళ్లం. కానీ ఇప్పుడు రెండు కొత్త బంతులు వాడాల్సి ఉంది. అయిదుగురు ఫీల్డర్లు సర్కిల్ లోపలే ఉండాలి. దీంతో పార్ట్ టైమ్ బౌలర్ అవసరం తగ్గిపోయింది""అంతేగాక రివర్స్ స్వింగ్‌ను ఎక్కువగా చూడలేకపోతున్నాం. అలాగే ఫింగర్ స్పిన్నర్ల ఆటను కోల్పోతున్నాం. ఈ పరిస్థితుల్లో తమ బాధ్యతలను సులువుగా అర్థం చేసుకుండా, సహజసిద్ధంగా ఆడే ఆటగాళ్లు జట్టులో ఉండాలని కోరుకుంటున్నాను. అలాంటి 15 మందిని ఎంపిక చేయాలి" అని గౌతమ్ గంభీర్ అన్నాడు. కాగా, శ్రీలంక పర్యటనకు భారత జట్టును రేపటి లోపు ప్రకటించే అవకాశం ఉంది.




## జేమ్స్ ఆండర్సన్ 21 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో అద్భుత క్షణాలు


ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ జేమ్స్ అండర్సన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఇటీవల లార్డ్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టుతో జేమ్స్ రిటైర్మెంట్ ప్రకటించాడు.తన 21 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో 188 టెస్టులు ఆడిన అండర్సన్ మొత్తం 704 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.ప్రపంచ టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్లలో అండర్సన్ మూడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా.. ఆసీస్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ 708 వికెట్లు పడగొట్టాడు. వీరిద్దరి తర్వాతి స్థానం అండర్సన్‌దే. అయితే, ముత్తయ్య, వార్న్ ఇద్దరూ స్పిన్నర్లే. పేసర్ల పరంగా చూస్తే అండర్సన్‌దే అగ్రస్థానం. ఈ నేపథ్యంలో అతని సుదీర్ఘ కెరీర్‌లో కొన్ని అద్భుత క్షణాలు చూద్దాం..2003, మేలో జింబాబ్వేపై ఆండర్సన్ టెస్ట్ అరంగేట్రం2003 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రదర్శన2003లో వన్డేల్లో హ్యాట్రిక్ సాధించిన తొలి ఇంగ్లిష్ ఆటగాడిగా ఘనత2010–11లో ఇంగ్లండ్ యాషెస్ సిరీస్ గెలవడంలో అండర్సన్ కీలక పాత్ర2012లో భారత్ గడ్డపై ఇంగ్లండ్ జట్టు చారిత్రాత్మక సిరీస్ విజయంలార్డ్స్ వేదికగా న్యూజిలాండ్‌పై 300వ టెస్టు వికెట్‌వికెట్ నం.400.. ఈ మైలురాయిని చేరుకున్న మొదటి ఇంగ్లీష్ బౌలర్‌ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా భారత్‌పై అండర్సన్ హాఫ్ సెంచరీ2015 ప్రపంచ కప్ ప్రచారం తర్వాత వన్డేలకు అండర్సన్ దూరం2017లో లార్డ్స్‌లో మరో మైలురాయి.. 500వ టెస్టు వికెట్‌తన సహచరుడు స్టువర్ట్ బ్రాడ్‌తో అండర్సన్2018లో అండర్సన్.. గ్లెన్ మెక్‌గ్రాత్‌ను అధిగమించి టెస్ట్ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన ఫాస్ట్ బౌలర్‌గా ఘనతపాకిస్థాన్ ఆటగాడు అజర్ అలీ.. అండర్సన్‌కి 600వ టెస్టు వికెట్‌భారత్‌పై అండర్సన్ 700వ టెస్ట్ వికెట్ (బ్యాటర్: కుల్‌దీప్ యాదవ్)తన 42వ పుట్టినరోజుకు కొద్ది రోజుల ముందు అంతర్జాతీయ క్రికెట్‌కు అండర్సన్ వీడ్కోలు704 టెస్టు వికెట్లతో కెరీర్ ముగింపు..



## వీరిద్దరూ సచిన్, ధోనీలాంటి వారు.. రీప్లేస్ చేయలేం: కపిల్ దేవ్

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచకప్ విజేతగా టీమ్ ఇండియా నిలవగానే.. సీనియర్ ఆటగాళ్లు పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు.వీరి లేని లోటు జట్టులో స్పష్టంగా కనిపిస్తుందని పలువురు మాజీలు విశ్లేషిస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి మాజీ దిగ్గజం కపిల్ దేవ్ చేరాడు. రోహిత్, కోహ్లీలపై ప్రశంసలు కురిపించాడు."ఏ ఫార్మాట్‌లో అయినా.. రోహిత్, కోహ్లీల స్థానాలను మరొకరితో భర్తీ చేయలేం. భారత క్రికెట్‌కు వారు గొప్ప సేవకులుగా ఉన్నారు. టీ20 ప్రపంచకప్ విజయంతో వీరికి గొప్ప వీడ్కోలు లభించింది. విరాట్ అన్ని ఫార్మాట్లలో ప్రత్యేక ముద్ర వేసుకున్నాడు. కచ్చితంగా అతడిని టీ20ల్లో మిస్ అవుతాం. వీరిద్దరూ టీమ్‌ఇండియాకు సచిన్, ధోనీలాంటివారు. వీరిని రీప్లేస్ చేయలేం" అని కపిల్ పేర్కొన్నాడు.విరాట్ 14 ఏళ్ల టీ20 కెరీర్‌లో మొత్తం 125 మ్యాచ్‌లు ఆడాడు. 4188 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ.. 30 అర్ధ శతకాలు ఉన్నాయి. ఇక రోహిత్ 159 టీ20 మ్యాచ్‌ల్లో 4231 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు ఉన్నాయి. ఇక టీమ్‌ఇండియా పొట్టి ప్రపంచకప్‌ను రెండోసారి గెలవడంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంపై కపిల్ స్పందించాడు. గంభీర్‌తోపాటు భారత జట్టుకు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశాడు. గతంలో తాము సాధించినదానికంటే వీరు మెరుగ్గా రాణిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.

## ముంబైలో కొత్త ఇల్లు కొన్న కేఎల్ రాహుల్ దంపతులు..



క్రికెటర్ కేఎల్.రాహుల్, సతీమణి అతియా శెట్టి ముంబైలో నూతన గృహాన్ని కొనుగోలు చేశారు. బాంద్రాలోని పాలిహిల్ ప్రాంతంలోని రూ.20 కోట్లతో ఇల్లు కొనుగోలు చేశారు.సంధు ప్యాలెస్‌లో రెండవ అంతస్తులో 3,350 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ కొనుగోలు చేశారు. పత్రాల ప్రకారం వారు రూ.1.20 కోట్ల స్టాంప్ డ్యూటీ కోసం చెల్లించారు.బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి కుమార్తెనే అతియా శెట్టి, క్రికెటర్ కేఎల్ రాహుల్‌ను వివాహం చేసుకుంది. ఇద్దరు కలిసి బాంద్రాలోని పాలి హిల్ ప్రాంతంలో ఒక అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొన్నారు. సంధు ప్యాలెస్ భవనంలోని గ్రౌండ్ ప్లస్‌తో కలిసి మొత్తం 18 అంతస్తుల భవనం. అందులో రెండవ అంతస్తులో 3,350 చదరపు అడుగుల విస్తీర్ణంలో కేఎల్ రాహుల్ ఆస్తి ఉంది. రాహుల్, అతియా శెట్టి పత్రాల ప్రకారం రూ. 1.20 కోట్ల స్టాంప్ డ్యూటీ మరియు రూ. 30,000 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించారు. ఇక ఈ అపార్ట్‌మెంట్ నాలుగు కార్లు పట్టేంత పార్కింగ్ స్థలం వస్తుంది. ఇంటికి సంబంధించి లావాదేవీలు జూలై 15న జరిగింది.పాలి హిల్‌లో బాలీవుడ్ తారలు, ధనికుల ఇళ్లు ఉంటాయి. బాలీవుడ్ స్టార్ దిలీప్ కుమార్, అమీర్ ఖాన్ నివాసం కూడా ఇక్కడే ఉంది. అలాగే సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, జాన్వీ కపూర్ మరియు త్రిప్తి ది్రమీ వంటి పలువురు బాలీవుడ్ తారల ఆస్తులు కూడా బాంద్రాలో ఉన్నాయి.

## భారత ఒలింపిక్ బృందంలో అసలు కంటే కొసరే ఎక్కువ!



2024 ఒలింపిక్స్ లో పాల్గొనే 113 మంది అథ్లెట్ల వివరాలను భారత ఒలింపిక్స్ సంఘం అధికారికంగా ప్రకటించింది. భారత బృందంలో అథ్లెట్లను మించి అధికారులు, సహాయక సిబ్బంది ఉండడటం విశేషం.పారిస్ వేదికగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకూ జరిగే 2024 ఒలింపిక్స్ లో భారత్ 113 మంది అథ్లెట్లు, 140 మంది అధికారులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో పాల్గోనుంది. భారత బృందం వివరాలను జాతీయ ఒలింపిక్స్ సంఘం అధికారికంగా ప్రకటించింది.**టోక్యో, రియో గేమ్స్ కంటే తక్కువ...**2016 రియో ఒలింపిక్స్ లో 117 మంది అథ్లెట్లతో పాల్గొన్న భారత్..2022 టోక్యో ఒలింపిక్స్ లో మాత్రం 122 మంది సభ్యుల అతిపెద్ద బృందంతో బరిలో నిలిచింది. అంతేకాదు..గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్ ఓ స్వర్ణంతో సహా ఏడు పతకాలు సాధించింది. ఇందులో రెండు రజత, 4 కాంస్యాలు సైతం ఉన్నాయి.ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ లో మాత్రం భారత అథ్లెట్ల బృందం సంఖ్య 122 నుంచి 113కు తగ్గిపోయింది. వివిధ క్రీడాంశాలలో పాల్గొనటానికి కేవలం 113 మంది అథ్లెట్లు మాత్రమే అర్హత సంపాదించగలిగారు.2016, 2022 ఒలింపిక్స్ తో పోల్చిచూస్తే 2024 ఒలింపిక్స్ లో తక్కువమంది సభ్యుల బృందంతోనే భారత్ తన అదృష్టం పరీక్షించుకోబోతోంది.**సంయుక్త పతాకధారులుగా తెలుగుజోడీ...**ఒలింపిక్స్ ప్రారంభవేడుకల్లో పాల్గొనే భారత బృందానికి తెలుగుజోడీ ఆచంట శరత్ కమల్, పీవీ సింధు సంయుక్త పతాకధారులుగా వ్యవహరిస్తారు. 41 సంవత్సరాల భారత టేబుల్ టెన్నిస్ దిగ్గజం శరత్ కమల్ కు ఇది ఆరవ ఒలింపిక్స్ కాగా...పీవీ సింధుకు మూడో ఒలింపిక్స్ మాత్రమే.**66 మంది పురుషులు, 47 మంది మహిళలు..**పారిస్ గేమ్స్ లో పాల్గొనే 113 మంది సభ్యుల భారత అథ్లెట్ల బృందంలో 66 మంది పురుషులు, 47 మంది మహిళలు ఉన్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగంలో 30 మంది సభ్యులు, షూటింగ్ లో 21 మంది సభ్యులజట్లతో భారత్ పతకాలవేటకు దిగుతోంది.గత ఒలింపిక్స్ హాకీ పురుషుల విభాగంలో కాంస్య పతకం సాధించిన భారత్ 16 మంది సభ్యుల జట్టుతో పోటీకి దిగుతోంది. భారత జట్టుకు పెనాల్టీకార్నర్ స్పెషలిస్ట్ హర్మన్ ప్రీత్ సింగ్ నాయకత్వం వహిస్తున్నాడు.విలువిద్యలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులతో కూడిన జట్టు పతకాలవేటకు దిగుతుంటే..బ్యాడ్మింటన్లో 7, బాక్సింగ్ లో 6, గోల్ఫ్ లో 4గురు సభ్యుల జట్లతో పోటీకి దిగుతున్నారు.అశ్వక్రీడలో పాల్గొనటానికి ఒక్కరు మాత్రమే అర్హత సాధించగలిగారు. జూడో, రోయింగ్ క్రీడల్లో ఒక్కొక్కరు బరిలో నిలువనున్నారు. సెయిలింగ్, ఈత అంశాలలో ఇద్దరు చొప్పున, టెన్నిస్ లో ముగ్గురు, వెయిట్ లిఫ్టింగ్ లో ఒక్కరు, కుస్తీలో ఆరుగురు మాత్రమే భారత్ తరపున పాల్గొనబోతున్నారు.భారత్ ఖచ్చితంగా పతకాలు సాధించే అంశాలలో పురుషుల జావలిన్ త్రో, బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్, హాకీ, కుస్తీ, వెయిట్ లిఫ్టింగ్ అంశాలు మాత్రమే ఉన్నాయి.ఒలింపిక్స్ లో మొత్తం 32 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహిస్తుంటే..భారత అథ్లెట్లు మాత్రం 14 క్రీడల్లో మాత్రమే పాల్గొనటానికి అర్హత సాధించగలిగారు.**113 అథ్లెట్లకు 140మంది సహాయక సిబ్బంది...**ఒలింపిక్స్ లో 113 అథ్లెట్లు భారత్ తరపున బరిలో నిలుస్తుంటే..వారికి సహాయకులుగా 140 మంది సిబ్బంది పారిస్ బయలు దేరుతున్నారు. వీరిలో జట్టు మేనేజర్లు, వివిధ క్రీడల్లో శిక్షకులు, భారత ఒలింపిక్స్ సంఘం ప్రతినిధులు, వైద్యులు, ఫిజియోలు, వంట సిబ్బంది సైతం ఉన్నారు.సహాయక సిబ్బందిలో 67 మందికి మాత్రమే ఒలింపిక్స్ విలేజ్ లో ఉండేందుకు అనుమతి లభించింది. మిగిలిన వారంతా పారిస్ నగరంలోని హోటెల్ లో బస చేయనున్నారు.భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందానికి 18 మందితో సహాయక బృందం ఉండగా..ఆరుగురు వస్తాదులతో కూడిన కుస్తీ జట్టుకు 18 మంది సహాయకుల బృందం ఉండటం విశేషం.ఒలింపిక్స్ లో పాల్గొనే భారత అథ్లెట్ల శిక్షణ కోసం ' టాప్ ' పథకం కింద భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ 18 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.**నజరానాగా 7 కోట్ల రూపాయలు..**2024 ఒలింపిక్స్ లో భారత అథ్లెట్లు తొలిసారిగా రెండంకెల సంఖ్యలో పతకాలు సాధించే అవకాశం ఉందని, పతకవిజేతలకు నజరానాగా 7 కోట్ల రూపాయలు కేటాయించినట్లు..భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష ప్రకటించారు.టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించిన భారత హాకీజట్టు సభ్యులు..స్వర్ణం సాధిస్తే 2 కోట్ల రూపాయలు నగదు బహుమతిగా అందచేయనున్నారు. రజత పతకం సాధిస్తే కోటి రూపాయలు, కాంస్యం నెగ్గితే 75 లక్షల రూపాయలు చెల్లించనున్నారు.ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన అథ్లెట్లకు 42 లక్షల ( 50 వేల డాలర్లు ) రూపాయలు చొప్పున ఇస్తామని ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ప్రకటించింది.**రోజుకు 50 డాలర్లు.......**ఒలింపిక్స్ లో పాల్గొనే భారత అథ్లెట్లకు రోజుకు 50 డాలర్లు చొప్పున దినసరి భత్యంగా అందచేయాలని భారత ఒలింపిక్స్ సంఘం నిర్ణయించింది. మొత్తం 195 మంది సభ్యుల కోసం అలవెన్సులను సిద్ధం చేసింది.అథ్లెట్లకు 2 లక్షల రూపాయల నగదు మొత్తాన్ని, కోచింగ్ స్టాఫ్ కు లక్ష రూపాయల చొప్పున గ్రాంట్ ను తొలిసారిగా అందచేసింది. నలుగురు సభ్యుల గోల్ఫ్ బృందానికి అవసరమైన గోల్ఫ్ బ్యాగుల కోసం 4 లక్షల 40వేల రూపాయలు కేటాయించింది. అశ్వక్రీడల కోసం ప్రత్యేకంగా 9 లక్షల రూపాయలు అందుబాటులో ఉంచింది.

# కుర్రాళ్ల హృదయాల్లో దేవత ఈ అమ్మాయి..
# అందం ఉన్నా అదృష్టమే కలిసిరావట్లే..



తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది హీరోయిన్ మేఘా ఆకాష్. ఇప్పటివరకు పలు చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీకి అదృష్టమే కలిసరావట్లేదు.ఆడపాదడపా చిత్రాల్లో నటించినా.. ఈ బ్యూటీకి టాలీవుడ్ ఇండస్ట్రీలో అవకాశాలు రావట్లేదు. కానీ ఈ అమ్మడుకు సోషల్ మీడియాలో ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. నిత్యం ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ క్షణాల్లో వైరలవుతుంటాయి. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది హీరోయిన్ మేఘా ఆకాష్. ఇప్పటివరకు పలు చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీకి అదృష్టమే కలిసిరావట్లేదు. ఆడపాదడపా చిత్రాల్లో నటించినా.. ఈ బ్యూటీకి టాలీవుడ్ ఇండస్ట్రీలో అవకాశాలు రావట్లేదు.కానీ ఈ అమ్మడుకు సోషల్ మీడియాలో ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. నిత్యం ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ క్షణాల్లో వైరలవుతుంటాయి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన క్యూట్ ఫోటోస్ నెట్టింట వైరల్ గా మారాయి. చుడిదార్ లో పద్దతిగా కనిపిస్తూ నెటిజన్లను మంత్రముగ్దులను చేస్తుంది. తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్ మేఘా ఆకాష్. ముఖ్యంగా ఈ అమ్మాయికి కుర్రాళ్ల ఫాలో యింగ్ ఎక్కువే. యంగ్ హీరో నితిన్ నటించిన లై తో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోకపోవడంతో ఈ బ్యూటీకి గుర్తింపు రాలేదు.ఆ తర్వాత ఛల్ మోహన్ రంగ, డియర్ మేఘా, ప్రేమదేశం, రాజ రాజ చోర, గుర్తుందా శీతాకాలం చిత్రాల్లో మెరిసింది. ఇటీవలే రావణాసుర లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించింది.తెలుగుతోపాటు తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించింది. అందం, అభినయంతో మెప్పించినా ఈ బ్యూటీకి తెలుగులో మాత్రం ఆశించి నంతగా అవకాశాలు రావడం లేదు. ఇప్పుడిప్పుడే తమిళంలో కొన్ని లు చేస్తూ బిజీ అవుతుంది మేఘా.







# నభా నటేశ్ 'థ్యాంక్స్' పోస్ట్..
# లండన్‌లో మౌనీరాయ్!


నభా నటేశ్ తన స్టిల్ పోస్ట్ చేసింది. ఆ ఫొటో తీసిన వారికి థ్యాంక్స్ చెప్పింది. మౌనీరాయ్.. లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతోంది. సంబంధిత ఫొటోలు షేర్ చేసింది.ఓ ఈవెంట్‌లో దిగిన ఫొటోలను రాశీఖన్నా పోస్ట్ చేసింది.నభా నటేశ్

















Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written